'మహా శివరాత్రి'కి ఏర్పాట్లు చేయాలి

- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించాలి
- సమన్వయంతో జాతరను సక్సెస్ చేయాలి • ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఫిబ్రవరి 6: మహా శివ రాత్రి జాతర ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. వచ్చే నెల మార్చి 7, 8, 9తేదీల్లో రాజన్న ఆలయంలో నిర్వహించనున్న మహా శివ రాత్రి జాతర ఏర్పాట్లపై మంగళవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జాతర సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. మహా శివరాత్రి జాతరను రాష్ట్ర పండుగగా భావించి భక్తులు సులభంగా, వేగంగా స్వామివారిని దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పుర ప్రముఖులకు గతంలో మాదిరి బ్యాడ్జిలు అందజేసి సులభ దర్శనం చేసుకునేలా చూడాలన్నారు. భక్తుల కోసం రెండు క్యూలు, వీఐపీల కోసం మూడో క్యూ శివరాత్రిలోగా ఏర్పాటు చేయాలన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద తాగునీరు, కుర్చీలు, పందిళ్లు సౌకర్యం కల్పించాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక బస్సుల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రతి పాయింట్‌లో పారిశుధ్య సిబ్బందిని నియమించాలన్నారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆధ్యాత్మికత, భక్తి భావం ఉట్టిపడేలా ఏర్పాట్లు ఉండాలన్నారు.

వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలను పరిశీలించి కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్‌కు సూచనలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మహా శివరాత్రి జాతరకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జాతర సమన్వయ కమిటీ చైర్మన్ అనురాగ్ జయంతి సూచించారు. వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం దాకా, అనుసందాన రోడ్ల మరమ్మత్తు పనులను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ వసతి గదుల్లో ఏమైనా ఇబ్బందులుంటే పరిష్కరించాలని ఈవో కృష్ణప్రసాద్‌కు సూచించారు. మున్సిపల్, ఆలయ అధికారులు సంయుక్తంగా పారిశుధ్య పనులు చేయించాలన్నారు. జాతరలో మే ఐ హెల్ప్ యూ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర ప్రదేశాల్లో నాణ్యమైన తాగునీటిని అందుబాటులో ఉంచాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. బద్ది పోచమ్మ ఆలయానికి బోనాలతో వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి సమావేశం నిర్వహిస్తామని, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు.

జాతరకు భారీ బందోబస్తు: ఎస్పీ

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. సైన్ బోర్డ్, టోయింగ్ వాహనం, క్రేన్ అందుబాటులో ఉంచాలని ఈవోకు సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, ట్రెయినీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ నాగేంద్రాచారి, తహసీల్దార్ మహేశ్, మున్సిపల్ కౌన్సిలర్ అన్వేశ్, ఆలయ ఈఈ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ హన్మాండ్ల రవి, S/o ఒదయ్య, తంగళ్ళపల్లి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన కూలిన ఇంటి స్థలం, H.No. 5-101, దీని విస్తీర్ణం: 97.50 చ॥గ॥, తంగళ్ళపల్లి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 06-02-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ నవకోటి సరిత, W/o మునుస్వామి, రాచర్ల బొప్పాపూర్, గ్రామం బొప్పాపూర్, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం 167.91 చ॥గ॥, దీని యొక్క సర్వే నెం: 26/D, బొప్పాపూర్ గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 06-02-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ సుల్తాన్ పద్మ, W/o ఎల్లయ్య, చంద్రంపేట, సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 398.63 చ॥గ॥, మరియు దీని యొక్క సర్వే నెం: 999, చంద్రంపేట సిరిసిల్ల పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 06-02-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ కోల నర్సయ్య, S/o కశరం, వెంకటాపురం గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 121 చ॥గ॥, మరియు దీని యొక్క సర్వే నెం: 919, వెంకటాపూర్ గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 06-02-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా! నా క్లయింట్లు అయిన i) సయ్యద్ సాదీక్, తండ్రి: హఫీజ్ మరియు ii) సయ్యద్ హసీయ బేగం, భర్త: సయ్యద్ సాదీక్, నివాసం: ఇంటి నెం: 10-6-18/1, B.Y. నగర్, సిరిసిల్ల పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా గార్లు దిగువ చూపబడిన షెడ్యూల్‌లో గల స్థిరాస్తిని i) గౌడ @ సింగారం హరిత @ అనూష, ii) గౌడ కిరణ్ గార్ల వద్ద నుండి కొనుగోలు చేయుటకు విక్రయ ఒప్పందం చేసుకొనియున్నారు.

దిగువ చూపబడిన షెడ్యూల్‌లో గల ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఏమైనా అభ్యంతరంలు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత మీ దగ్గర ఉన్నటువంటి తగిన సాక్ష్య ఆధారాలతో ఒరిజినల్ దస్తావేజులతో యుక్తముగా ఇట్టి ప్రకటన వెలువడిన తేది నుండి (7) రోజుల లోపు క్రింద పేర్కొనబడినటువంటి మా కార్యాలయములో సంప్రదించగలరు. వారం రోజుల తదుపరి ఇట్టి షెడ్యూల్‌లో గల స్థిరాస్తి పై ఎలాంటి వివాదములు లేవని భావించి మా క్లయింట్లు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు సిద్ధముగావున్నారు.

షెడ్యూల్

Item No. 1) ఇంటి నెం. 8-3-5 కొంత భాగంతో పాటు 125 చదరపు గజాల ఖాళీస్థలం, గాంధీనగర్, సిరిసిల్ల పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా యొక్క హద్దులు:
తూర్పు : మ్యన రామచంద్రం ఇల్లు No. 8-3-6
పడమర : మిగతా ఇంటి నెం. 8-3-5/A i.e. the item no.2
ఉత్తరం : డ్రైనేజ్
దక్షిణం : రోడ్

Item No. 2) ఇంటి నెం. 8-3-5/A మిగితా 125 చదరపు గజాల ఖాళీస్థలం, గాంధీనగర్, సిరిసిల్ల పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా యొక్క హద్దులు:
తూర్పు : మిగతా ఇంటి నెం. 8-3-5 i.e. the item no.1
పడమర : ఆడెపు శ్రీనివాస్ ఇల్లు
ఉత్తరం : డ్రైనేజ్
దక్షిణం : రోడ్

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్, న్యాయవాది
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల. సెల్: 98490 92590

హోంగార్డుల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యత

- ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 6: హోంగార్డుల ఆరోగ్యమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో మంగళవారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, ట్రెయినీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, వైద్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఇండియన్ కౌన్సిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోంగార్డు సిబ్బందికి ఈఎన్‌టీ, అర్థో, పీడీయాట్రిక్, ఫిజీషియన్, గైనకాలిస్ట్, డెంటల్, కంటి ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో హోంగార్డులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మెగా శిబిరం ఏర్పాటుచేసిన ఐఎంఏ సభ్యులు, వైద్యులకు ఎస్పీ అభినందించారు. జిల్లాలోని 198 హోంగార్డు సిబ్బంది, వారి కుటుంబసభ్యుల ఆరోగ్యమే తమ ప్రథమ ప్రాధాన్యతని తెలిపారు. హోంగార్డులకు ఆరోగ్య కార్డులు అందించినట్లు చెప్పారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు, యోగా, క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రవీందర్, కోడం విక్రం, డాక్టర్ రాజేందర్, లీలాశీరిష, గీతావాణి, మంజూష, వంశీ, శివరామ కృష్ణ, సాయి, శ్రవణ్, అభినవ్, స్వామి, ఆర్ఐలు రమేశ్, యాదగిరి, మధుకర్ ఉన్నారు.

హోంగార్డుకు కార్డు అందజేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

CHANGE OF NAME

★I, CHITTIMALLA RAMADEVI, W/o. Mukka Rajalaxmaiah, R/o. 2-11-1, Market Road, Jammikunta, Karimnagar, TS. Changed My Name as MUKKA RAMADEVI, W/o. Mukka Rajalaxmaiah.
NT-311079

★I, CHITTIMALLA SRIMANNARAYANA, S/o. Venkataiah, R/o. 8-1-105, Gandhichowk, Jammikunta, Karimnagar, TS. Changed My Name as CHITTIMALLA SREEMANNARAYANA, S/o. Venkataiah.
NT-311079

CHANGE OF NAME

★I Narla Harika, W/o. Narla Shankar @ Before Marriage Moota Mounika D/o Moota Bhumaiah, R/o. H.No. 3-191, Jabithapur (Vill), Jagithyal Dist. after marriage changed my name as NARLA HARIKA W/O. NARLA SHANKAR.
NTK-316887

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

రాతిగుండ్లకు రాముడి చిత్రాలు

- ఆధ్యాత్మిక చింతనలో మామిడిపల్లిలోని రాములగుట్ట
- భక్తులను ఆకట్టుకుంటున్న చిత్రాలు • సుందరంగా తీర్చిదిద్దిన ఆలయ అధికారులు

ఆలయం వద్ద రాతి గుండుకు వేసిన స్వామి వారి శంఖు చక్రాలు

రాతిగుండుకు వేసిన శ్రీసీతారామస్వామి దివ్యస్వరూపం

వేములవాడ అనుబంధ దేవాలయమైన మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న రాతి గుండ్లకు వేసిన రాముడి చిత్రపటాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. రామన్నసరణ వాక్యాలను భక్తులు ఆలయానికి చేరుకోగానే స్మరించేలా ప్రతీ రాతి గుండుకు జై శ్రీరామ్.. అంటూ రాయించారు. అలాగే రాముడి పాదముద్రలు, గరుడ పక్షి, శ్రీ సీతారామస్వామి దివ్యస్వరూపం, శంకుచక్రాలు వంటి చిత్రాలు తీర్చిదిద్దడంతో ఆధ్యాత్మిక ఉట్టిపడుతున్నది. దీంతో రాముల గుట్ట ప్రాంతం రామనామస్మరణతో మార్మోగుతున్నది.

- కోనరావుపేట, ఫిబ్రవరి 6

రాములోరి కల్యాణోత్సవ కమిటీ

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 6: తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో గల రామునిబండలోని శ్రీ సీతారాముల కల్యాణోత్సవ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దుబ్బాక రమేశ్, ఉపాధ్యక్షులుగా కారంగుల కృపాకర్‌రావు, బండి మల్లయ్య, కోశాధికారిగా కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఇట్టిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శులుగా కాపరవేని మల్లయ్య, తాళ్లపల్లి శ్రీను, నర్ర నరేందర్‌రెడ్డి, పలువురిని సలహా కార్యదర్శులుగా ఎన్నుకున్నారు. ఇక్కడ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌గౌడ్, నాయకులు మాట్ల మధు, సతీశ్‌రెడ్డి, రాజిరెడ్డి, పబ్బతి విజయేందర్‌రెడ్డి, తుపాకుల సత్తయ్య, కృష్ణారెడ్డి, పరశురాములు, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, ప్రమోద్, శ్రీకాంత్, శ్రావణ్, అప్రోజు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

చందుర్తి, ఫిబ్రవరి 6: వార్షిక పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశమయ్యారు. పాఠశాలలోని సమస్యలు, బడికి కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. గోరుముద్ద కార్యక్రమ నిర్వాహణ దాతలు విరాళాలు అందించాలని కోరారు.

నేటి నుంచి పారిశుధ్య కార్యక్రమాలు

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 6: వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో బుధవారం నుంచి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవోలు శ్రీధర్, రాంరెడ్డి పేర్కొన్నారు. డ్రైనేజీలు, వాటర్‌ట్యాంకులు శుభ్రం చేయాలని, పొడి, తడి చెత్తను వేరు చేసి జీపీ ట్రాక్టర్లలో వేయాలని, నీటి సరఫరాలో లీకేజీలను గుర్తించి సరిచేయాలని సూచించారు. గ్రామ ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఆత్మవిశ్వాసంతో విజయం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 6: ఆత్మవిశ్వాసంతోనే విద్యార్థులు విజయం సాధిస్తారని విశ్రాంత ప్రిన్సిపాల్ బుర్ర మధుసూదన్ సూచించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బొప్పాపూర్, గొల్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు పయ్యావుల రామచంద్రం, సభ్యులు ఎనగుర్తి రమేశ్, నాయిని భాస్కర్‌రెడ్డి, పెంజర్ల దేవయ్య, పాటి దేవయ్య, హెచ్ఎం పాక మురళీధర్, తదితరులు ఉన్నారు.

బాల్క సుమన్‌పై ఫిర్యాదు

ముస్తాబాద్/ సిరిసిల్లటౌన్/ ఇల్లంతకుంట/ రుద్రంగి, ఫిబ్రవరి 6: చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. జిల్లాకేంద్రంతోపాటు ముస్తాబాద్, ఇల్లంతకుంట, ముస్తాబాద్, రుద్రంగి మండల కేంద్రాల్లో బాల్క సుమన్ దిష్టిబొమ్మను వారు దహనం చేశారు. కాగా, సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పట్టణశాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.

ఖబర్దార్ రేవంత్‌రెడ్డి

- తెలంగాణ ప్రదాత కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోబోం
- సీఎం దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

వేములవాడ, ఫిబ్రవరి 6: కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారుడు, తెలంగాణ ప్రగతి ప్రదాత కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోం.. ఖబర్దార్ రేవంత్‌రెడ్డి.. అని బీఆర్ఎస్ యువజన నాయకుడు వెంగళ శ్రీకాంత్‌గౌడ్ హెచ్చరించారు. కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం తెలంగాణచౌక్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మాట్లాడుతూ, కోట్లాడి సాధించిన తెలంగాణను కేసీఆర్ తొమ్మిదిన్నర ఏండ్లలోనే అభివృద్ధిలో మొదటిస్థానంలో నిలుపారన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి గొప్ప పరిపాలన అందించిన ఆయనపై రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరును ప్రజలు క్షమించరన్నారు. మరోసారి పునరావృతమైతే ఊరుకోబోమని హెచ్చరించారు.

వేములవాడ: పట్టణంలోని తెలంగాణచౌక్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ యువజన నాయకులు

బీఆర్ఎస్ నేతల బైండోవర్

తెలంగాణచౌక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు వెంగళ శ్రీకాంత్‌గౌడ్, బత్తుల మహేందర్‌యాదవ్, గుడిసె అరుణ్‌కుమార్, తుమ్మల దిలీప్, కొమిరె వెంకటసాయి, పార్వతి మహేశ్, షేక్ ఇబ్రహీం, మహ్మద్ ఫర్వేజ్, లింగం రాకేశ్, షేక్ రఫీక్‌ను వేములవాడ పట్టణ సీఐ కరుణాకర్ నాయబ్ తహసీల్దార్ రజిత ఎదుట బైండోవర్ చేశారు.

ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 6: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తే సహించేదిలేదని బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు అజ్మీరా తిరుపతినాయక్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ యూత్‌వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు అమలుకు కాంగ్రెస్ ప్రయత్నం చేయకుండా అనవరంగా తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌పై అసభ్యకరమైన భాషను ఉపయోగించడమేంటని విమర్శించారు. పీఏసీఎస్ డైరెక్టర్ ల్యాగల సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, పార్టీ నాయకుల గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకపోతే అంతే దీటుగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇక్కడ యూత్‌వింగ్ నాయకులు ములిగె ప్రమోద్, కొర్రి అనిల్, గంట కిరణ్, ఎండీ సద్దాం, సింగారపు మధు, సిరికొండ నాగరాజు, మందాటి రాము, బుర్ర వేని నాగరాజు, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్‌వింగ్ నాయకులు

జీపీ పాలకవర్గానికి సన్మానం

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 6: తంగళ్లపల్లి మండల గోపాలరావుపల్లెలో గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జీపీ మాజీ పాలకవర్గాన్ని ఎంపీటీసీ దుర్గాప్రసాద్ సన్మానించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సతీశ్ యాదవ్, వార్డు సభ్యులు ఉన్నారు.

అథ్లెట్స్ పోటీలకు ఎంపిక

చందుర్తి, ఫిబ్రవరి 6: గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 8నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జాతీయస్థాయి 10కే మాస్టర్ అథ్లెట్స్ పోటీలకు బండపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి మునీందర్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈసందర్భంగా మునీందర్‌రెడ్డిని ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

దవాఖాన పనుల్లో వేగం పెంచాలి

చందుర్తి, ఫిబ్రవరి 6: మండల కేంద్రంలో దవాఖాన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జడ్పీసీఈవో గౌతమ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో పర్యటించారు. నిర్మాణ దశలో ఉన్న 20పడకల దవాఖానను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ ఎంపీడీవో రవీందర్, ఎంపీవో ప్రదీప్‌కుమార్, వైద్యాధికారి సంపత్ ఉన్నారు.

తాళం వేసి ఇండ్లల్లో చోరీలు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 6: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బాబాజీనగర్, పద్మనగర్‌లో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసిన ఇళ్లలో రాత్రి వేళలో చోరీలకు పాల్పడ్డారు. బాబాజీనగర్‌లో మూడు, పద్మనగర్‌లో ఒక ఇంటిలో చోరీ చేశారు. ఈ మేరకు బాధితులు ఠాణాలో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి విచారణ చేపట్టారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కోనరావుపేట, ఫిబ్రవరి 6: కొలనూర్‌లో పోచమ్మ ఆలయ నిర్మాణానికి నాయీబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో రూ.10,116 విరాళంగా అందజేశారు. గ్రామ దేవత ఆలయ పునర్నిర్మాణానికి దాతలు ముందుకురావాలని గ్రామస్తులు కోరారు. ఇక్కడ ఇస్తారి ప్రవీణ్, ఓరుగంటి శంకర్, అరుణ్, తదితరులు ఉన్నారు.

డైరీ ఆవిష్కరణ

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 6: తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మంగళవారం ఆవిష్కరించారు. సర్దాపూర్ వ్యవసా